క్లుప్తంగా

వెండి నాగ పడగ బహూకరణ



నాగ పడగను అందజేస్తున్న దాతలు

నకిరేకల్ : నాగ పంచమి సందర్భంగా బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సకినాల రవి–జ్యోతి దంపతులు, వారి కూతురు–అల్లుడు తుమురుగోటి సింధు–పవన్‌కుమార్ సోమవారం నకిరేకల్‌లోని శివాలయంలో శివలింగానికి రూ.లక్ష విలువ చేసే వెండి నాగ పడగను బహూకరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని పెద్దబండ, ఇండోర్ స్టేడియం, గొల్లగూడ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 9గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ డి. శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎంసీ చైర్మన్ పోల్లెపల్లి సత్యనారాయణ కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్ డేలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలలోని ఇంగ్లిష్ బోధించే ఉపాధ్యాయుడి డిప్యుటేషన్ రద్దు చేయాలని కోరారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కట్టంగూర్ : ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని దుగినవెల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు ఎం అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటిలో ఉన్న విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు లేచి ఇంట్లో వస్తు సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన ముచ్చపోతుల యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం చైర్మన్ పల్లె రవికుమార్ సోమవారం రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ముచ్చపోతుల శ్రీనివాస్, ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్, పెరమాండ్ల యాదగిరి, పత్రాప్, నీరుడు సైదులు, అద్దంకి వెంకటయ్య, గాలి సాయి, చందు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

చండూరు : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరులో సోమవారం జరిగిన ఏఐఎస్‌ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, బొడ్డుపెల్లి అర్జున్, మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ పాల్గొన్నారు.

10న బీసీ సింహగర్జన

నల్లగొండ టౌన్: సెప్టెంబర్ 10న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు చింతకింది స్వామికుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో సింహగర్జన సభ వాల్ పోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. జగదీష్ గౌడ్, కారింగ్ నాగరాజు, చిన్నగాని నాగరాజు, స్వామి పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

మునుగోడు : పేద కుటుంబాలకు చెందిన గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ కవిత సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు రంగమ్మ, అంగన్‌వాడీ టీచరుల పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : హైదరాబాద్‌లోని కోకాపేటలో ఈ నెల 27న జరిగే పెరిక సంఘం భవన పూజ, బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గటిక విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బీటీఎస్‌లోని పెరిక సంఘం భవన్‌లో బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జుట్టుకొండ సత్యనారాయణ, పెరిక హాస్టల్ అధ్యక్షుడు అంగిరేకుల నాగార్జున, దాసరి మల్లేషం, జిల్లా అధ్యక్షుడు ముత్తిని శ్యాంసుందర్, నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ మేడిశెట్టి యాదయ్య, జూకూరు రమేష్, స్వరూప, సుజాత, జానయ్య వెంకన్న పాల్గొన్నారు.

అభ్యర్థుల ప్రకటనపై బీఆర్‌ఎస్ సంబరాలు



నల్లగొండ పట్టణంలో డప్పు వాయిస్తున్న మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి



నకిరేకల్ : సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చండూరులో సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు



శాలిగౌరారం : సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



చిట్యాల : సంబరాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి సీఎం కేసీఆర్ టికెట్ ప్రకటించడంతో సోమవారం బీఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే ఇంటివద్దకు చేరుకొని ఎమ్మెల్యేను ఎత్తుకుని నృత్యాలు నిర్వహించారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి కంచర్ల భూపాల్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ఖరారు చేయడంతో సోమవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో ..

నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కంచర్ల భూపాల్‌రెడ్డికి ఖరారు చేయడంతో తిప్పర్తి మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని రెండోసారి సీఎం కేసీఆర్ ప్రకటించడంతో కనగల్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఎంపీపీ కరీంపాషా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్యను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. క్యాంపు కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వద్దకు వివిధ మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చేరుకుని బాణసంచా పేల్చి ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీలు మాద ధన లక్ష్మీనగేష్, బలరాం, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, నడింపల్లి మహేష్, పుల్లెంల వెంకట్, బొబ్బలి శ్రవన్, జనిగ నాగరాజు, మట్టిపల్లి రాజు, రవిచందర్, బొబ్బలి దేవేందర్, జినకల వినయ్, చొక్కయ్య, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాలలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి, గుండెబోయిన సైదులు తదితరలుఉ పాల్గొన్నారు.

కేతేపల్లి : నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ప్రకటించడంపై ఆపార్టీ నాయకులు సోమవారం కేతేపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్నయాదవ్, బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మాందాసు విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల అనిత, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, జేరిపోతుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల కేంద్రంలో..

చండూరు(గట్టుప్పల్) : మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గట్టుప్పల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, బంతిలాల్, అవ్వారి గీత శ్రీనివాస్, సర్పంచ్ పంకర్ల పద్మ నరసింహ, అంతంపేట ఉపసర్పంచ్ రాజు, గ్రామ శాఖల అధ్యక్షులు బండారి చంద్రయ్య, మండలి నరసింహ, పంకెర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చండూరులో బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రకటించడంతో బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మునుగోడు నియోజకవ్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, మునగాల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నాంపల్లి : మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ప్రకటించడంతో బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, మాల్ మార్కెట్ చైర్మన్ కడారి శ్రీశైలం, పడింపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయ పాలకవర్గం నియామకం

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పాలక మండలిని ఎండోమెంట్ అధికారులు సోమవారం ప్రకటించారు. మూడేళ్లుగా తాత్కాలిక అభివృద్ధి కమిటీతో పాలన కొనసాగించారు. 14 మంది సభ్యులతో కూడిన నూతన పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ అధికారులు ప్రకటించారు. చైర్మన్‌గా దర్వేశిపురం గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీళ్లబావి గ్రామానికి చెందిన అల్లుబెల్లి నర్సింహారెడ్డిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి 4 నెలల క్రితమే ప్రకటించారు. వారం రోజుల్లో పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పాలకవర్గ సభ్యులుగా అల్లుబెల్లి నర్సింహారెడ్డి, జినుకుంట్ల శ్రీశైలం, పర్వతం పార్వతమ్మ, బుక్క నాగరాజు, జినుకుంట్ల సైదులు, కంచరకుంట్ల శంకర్ రెడ్డి, బుక్క రవి, రొయ్య రాజరాములు, బొమ్మగాని యాదగిరి, పల్లెబోయిన యాదగిరి, బొమ్ము యాదగిరి, చనగోని శ్రీకాంత్, నకిరేకంటి వెంకన్న, మంచుకొండ శంకర్‌లను ప్రకటించారు. ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా ఆలయ అర్చకుడు నాగోజు మల్లాచారిని నియమించారు.

మునుగోడు తహసీల్దార్‌గా నరేందర్



మునుగోడు : మునుగోడు తహసీల్దార్‌గా ఎం. నరేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన కృష్ణారెడ్డి పదోన్నతిపై బదిలీ కాగా పది రోజులుగా ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ ఎన్. నరేష్ బాధ్యతలు నిర్వర్తించారు. కాగా నరేష్ నుంచి తహసీల్దార్ నరేందర్ బాధ్యతలు స్వీకరించారు.

కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ : సెప్టెంబర్ 3న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న పద్మశాలీ సంఘం బహిరంగ సభ కరపత్రాన్ని నల్లగొండలోని ఎల్‌పీటీ మార్కెట్‌లో గల సంఘం భవన్‌లో ఆవిష్కరించారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, కర్నాటి యాదగిరి, సతీష్‌కుమార్, లక్ష్మినర్సయ్య, నాగరాజు, చిలుకూరి పరమాత్మ, గంజి మురళి, రామలింగం, కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

25న ముదిరాజ్ ప్లీనరీ

నల్లగొండ టౌన్ : హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టు దగ్గర ఈ నెల 25న నిర్వహించనున్న ముదిరాజ్ ప్లీనరీకి జిల్లా నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిడిగం నాగయ్య, కార్యదర్శి బోళ్ల వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గడియారం సెంటర్‌లో ముదిరాజ్ ప్లీనరీ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. వెలుగు రవి, చింతకాయల పుల్లయ్య, అంజయ్య, కోట్ల సునిత, జోగు వెంకటేశ్వర్లు, అశోక్, మెరుగు వెంకన్న, నాగయ్య, ఎల్లయ్య, నాగరాజు, సైదులు, స్వామి, గణేశ్, సాయి కుమార్, సందీప్, నాని, నవీన్ పాల్గొన్నారు.


బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

మునుగోడు : నియోజకవర్గంలోని మునుగోడు, నారాయణపురం, చండూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 6.45 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో మునుగోడు కమ్మగూడెం నుంచి సానబండ ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు కిలోమీటరు, నారాయణపురం మండలంలోని వాయిలపల్లి బీటీ రోడ్డు నుంచి ఘట్టుప్పల్ వరకు 3.90 కిలోమీటర్లు, చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామం నుంచి చొప్పరివారిగూడెం వరకు 2020 మీటర్ల పొడవున బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

పనులు ప్రారంభం

మునుగోడు : మండలంలోని ఇప్పర్తి గ్రామ పంచాయతీ పునర్ నిర్మాణ పనులను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ప్రారంభించారు. ఎంపీటీసీ సైదులు తన నిధుల నుంచి రూ. 2 లక్షలు కేటాయించగా ఆ పనులను ప్రారంభించారు.

ఐటీ హబ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ : నల్లగొండ పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఐటీ హబ్‌ను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. హబ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

నకిరేకల్ : పని కోసం వలస వచ్చిన ఓ యువకుడు తప్పిపోయిన సంఘటన నకిరేకల్‌లో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గుండురు కోటేష్(21) అనే యవకుడు నాలుగు నెలల క్రితం నకిరేకల్‌కు పని కోసం వలస వచ్చాడు. స్థానిక భావన ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లో పని చేస్తున్నాడు. ఈ నెల 17న ఇంటికి వెళ్లి వస్తా అని షాపు ఓనర్‌కు చెప్పి వెళ్లాడు. కోటేష్ ఇంటికి రాకపోవడంతో సోమవారం తండ్రి కిష్టయ్య వచ్చి నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలవాలి



కట్టంగూర్ : కల్మెరలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : పేద ప్రజల, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో కోటి పదహేరు లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు, ఇరవై లక్షల నిధులతో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం, పదిహేను లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులు, ఆరు లక్షల రూపాయలతో హైవే రోడ్డు పక్కన నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్యను కేసీఆర్ ప్రకటించడంతో గ్రామస్తులు ఆయనకు కుంకుమ, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి రాజు, ఏఎంసీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృదికి కృషి

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కల్మెర గ్రామంలో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, దుగినవెల్లి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా దుగినవెల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ప్రకటించడంపై బీఆర్‌ఎస్ నాయకులు కట్టంగూర్‌లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచ్‌లు పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, వనం సైదమ్మదుర్గయ్య, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ పోరెళ్ల సునిత బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, వెంకటాచారి విద్యుత్ డీఈ సుధీర్‌కుమార్, ఎస్ఈ చంద్రమోహన్, ఏడీ శ్రీకాంత్, ఏఈ ఆర్‌ఎస్‌జే కుమార్ పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : రెండో ఏఎన్‌ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆరోరోజు సమ్మె చేస్తున్న ఏఎన్‌ఎంలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేష్, ఏఎన్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, వసంత, సుశీల, గీతారాణి, భూదేవి, లత, సైదమ్మ, రేణుక, సరిత, గాయత్రి, సత్యమ్మ, విజయసుధ, నిర్మల, పార్వతి, సులోచన, సాలమ్మ, గీత, నీలవేణి, జ్యోతి, శారద, పుష్ప, విజయలక్ష్మి, రజిత, రెహాన, నాగలక్ష్మి, లెనిన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి





నాగుల పంచమి సందర్భంగా సోమవారం పానగల్లు రోడ్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయం, ఐటీఐలోని రేణుక ఎల్లమ్మ ఆలయం, వీటీ కాలనీలోని నాగుల పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు.

\- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

వైభవంగా గ్రామ దేవతల ఉత్సవాలు



జలబిందెలను తీసుకెళ్తున్న మహిళలు

కట్టంగూర్ : ముత్యాలమ్మ, వనం మైసమ్మ గ్రామ దేవతల ఉత్సవాలు సోమవారం మండల కేంద్రలో వైభవంగా ప్రారంభమయ్యాయి. కురుమర్తి రోడ్డు వెంబడి గౌడ కులస్తులు నూతనంగా ఆలయాలు నిర్మించారు. ముత్యాలమ్మ, మైసమ్మ విగ్రహాలను గ్రామంలో డప్పుచప్పుళ్లతో ఊరేగించి జలాభిషేకం చేశారు. ఆలయంలో గణపతి పూజ, అఖండ దీపారాధన, గణపతి హోమం, నవగ్రహ హోమం, దుర్గా సహిత రుద్రహోమం, యంత్రాల జపం, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు.

నలంద ఫార్మసీ విద్యార్థుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

నల్లగొండ రూరల్ : విద్యార్థినుల పట్ల కళాశాల యాజమాన్యం అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ చర్లపల్లిలోని నలంద ఫార్మసీ విద్యార్థులు సోమవారం అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ప్రశ్నిస్తే కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చదవడం లేదని చెప్పి వేధింపులకు గురిచేస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. విద్యార్థుల నుంచి అనేక రకాల ఫీజులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కృపాకర్ రెడ్డి, ఏఓ కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్స్‌పాల్ సురేష్‌లు బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి హేమంత్, అభినవ్, మురళి, అశోక్, దినేష్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డుపై ట్రాఫిక్‌జామ్ కావడంతో పోలీస్‌లు విద్యార్థులకు సర్దిచెప్పారు.

కుటుంబ సభ్యుల చెంతకు మతిస్థిమితం లేని మహిళ

కేతేపల్లి: మతిస్థిమితం కోల్పోయి రోడ్డు వెంట తిరుగుతున్న ఓ మహిళను జీఎమ్మార్ సిబ్బంది సోమవారం కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంటకు చెందిన పిడుగు తిరుపతమ్మ వారం రోజుల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయింది. రెండు రోజుల క్రితం కేతేపల్లి మండలం చీకటిగూడెం వద్దకు చేరుకున్న మహిళ రోడ్డు వెంట తిరుగుతూ వాహనాలకు ఎదురు వెళ్తోంది. గమనించిన కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద పనిచేస్తున్న జీఎమ్మార్ అధికారులు ఆమెతో పలుమార్లు మాట్లాడి అతి కష్టం మీద వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. జీఎమ్మార్ సిబ్బంది తమ వాహనంలో ఆమెను ద్వారకుంటకు వెళ్లారు. పంచాయతీ కార్యదర్శి సమక్షంలో మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్ ఎల్.రమేష్, నాగక్రిష్ణ, పి.చంద్రశేఖర్, జి.రమేష్ పాల్గొన్నారు.

నాంపల్లిలో టీబీ హెల్త్ క్యాంపు

నాంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీబీ హెల్త్ క్యాంపు నిర్వహించారు. 27 మంది అనుమానితుల వద్ద రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఇక్బాల్ మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు సునీత, కవిత, లలిత, అంగన్‌వాడీ టీచర్ ఎదుళ్ల థెరిస్సా పాల్గొన్నారు.

మత్స్యకారుల వలకు చిక్కిన కొండచిలువ

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చే రాచకాలువ వద్ద చేపల కోసం వేసి ఉంచిన వలకు సోమవారం 10 అడుగుల పొడవు గల కొండచిలువ చిక్కింది. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన మత్స్యకారులు కొండచిలువను కర్రలతో కొట్టి చంపారు.

దర్వేశిపురం ఆలయం వద్ద కర్ణాటక ఎమ్మెల్యే పూజలు



ఆలయం ఎదుట ఎమ్మెల్యే విఠల్ సోమన్న

కనగల్ : దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కర్ణాటక ఖానాపూర్ ఎమ్మెల్యే విఠల్ సోమన్న హల్గేకర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రవాస్ వర్క్‌షాప్‌లో భాగంగా ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పులకరం భిక్షం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కస్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి,తిరందాస్ కనకయ్య, గోన ప్రవీణ్ రావు, గంగిపల్లి స్వామి, పోలోజు భిక్షమాచారి, శంకర్ గౌడ్, ఓర్సు శ్రీనివాస్, దేవేందర్, కొర్వి శ్రీనివాస్, కాడింగు ముత్యం, జిల్లా శేఖర్, దాసరి వెంకన్న, బైరగోని అశోక్, బోగరి తిరుపతయ్య, బండమీది సురేందర్, శివాజీ, కొంగల రమేశ్, బోగరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో పర్యటించిన విఠల్ సోమన్న

నల్లగొండ టూ టౌన్ : ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని ఖానాపూర్ ఎమ్మెల్యే విఠల్ సోమన్న సోమవారం నల్లగొండ పట్టణంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎరుకొండ హరి, రేగట్టే రుకన్నా, కొత్తపల్లి వెంకట్, శీను తదితరులు పాల్గొన్నారు.